నేటి దినపత్రిక
# సూర్య
గురువారం 28
డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు




138 ఏళ్లు దేశానికి అంకితమైన సేవను
పూర్తి చేసుకున్నందుకు
కాంగ్రెస్ పార్టీకి అభినందనలు!
ఈ శుభ సందర్భంగా, ఈ గొప్ప రాజకీయ
అస్తిత్వానికి పునాది వేసిన మహానాయకులకు
హృదయపూర్వక కృతజ్ఞతలు



Somu Anilkumar Reddy
UDAYAGIRI CONSTITUENCY, CONGRESS LEADER

# 12వ తేదీ నాటికి పరిశీలన ప్రక్రియను పూర్తి చేస్తాం



## - కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**జిల్లాలో పెండింగ్ లో వున్న క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ను 2024 జనవరి, 12వ తేదీ నాటికి పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి పారదర్శకతతో స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేలా కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఓటరు జాబితా పునశ్చరణ, ఎన్నికల ఇతర సంబంధిత అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2023 అక్టోబరు 27 నుంచి డిశంబరు 9వరకు స్వీకరించిన అభ్యంతరాలను 2024 జనవరి, 12వ తేదీ నాటికి పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేలా కృషిచేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గత నెల నవంబర్ మాసంలో 4,5 తేదీల్లో మరియు ఈ నెల డిసెంబర్ 2, 3 తేదీల్లో స్పెషల్ కాంపెయిన్ నిర్వహించి క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ లను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్స్ ను పూర్తి స్థాయిలో నియమించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రాజకీయ పార్టీ ప్రతినిధులకు మరోసారి సూచించారు. ఓటర్ల జాబితాలో నూరుశాతం అర్హులైన ఓటర్లు నమోదైవుండాలనే ఉద్దేశ్యంతో భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రతి వారం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తూ వారి వద్ద నుండి చిన్న ఫిర్యాదు అందినా వాటిని పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించడం జరుగుచున్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జరుగుచున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై రాజకీయ పక్షాల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో టిడిపి ప్రతినిధులు భువనేశ్వర ప్రసాద్, బి.ఎస్.పి ప్రతినిధులు శ్రీరాం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధులు బాల సుధాకర్, ఆం ఆద్మీ పార్టీ ప్రతినిధులు ధరణీ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ ను కలిసిన శ్రీరామ హనుమాన్ భక్త బృందం.

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని ఈనెల 23వ తేదీన శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం నందు శ్రీరామ హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరిగింది. ప్రసాద వితరణ కు అన్ని విధాల సహాయ



సహకారాలు అందించినటువంటి నగర శాసనసభ్యులు అనిల్ కుమార్ ను వారి నివాసం నందు కలిసి భక్త బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలోపాదర్తి బాలాజీ , పాదర్తి సాయిబాబా , తన్నీరు కిషోర్ కుమార్ , పబిశెట్టి నందకిషోర్ , దేవతి సాయిరాం , మోహిత్ , కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ళ మీద నిలబడి మున్సిపల్ కార్మికుల నిరసన.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజు కు చేరడంతో బుధవారం నాడు నాయుడుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద మోకాళ్ళ మీద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేస్తాను అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పి గద్దినెక్కిన తర్వాత కార్మికుల ఇచ్చిన హామీలను విస్మరించడం దారుణమని ఆయన తెలిపారు. కరోనా కాలంలో మున్సిపల్ కార్మికులు ఫ్రంట్ లైన్ వారియర్స్ అని కీర్తించి నేడు ఆయన అధికారం చేపట్టి నాలుగున్నరెంళు గడిచిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడం వైసిపి అసమర్థతకు నిదర్శనమని తెలిపారు. మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ సమస్యలు విన్నారు ఏ సమస్యలు పరిష్కారం చేశారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం మొండిపట్టుదలకు పోకుండా కార్మికుల న్యాయమైన సమస్యలను తక్షణం చర్చించి పరిష్కారం చేయాలని అలా లేని పక్షంలో త్వరలో కరెంటు,



నీరు బంద్ చేస్తామని ఆయన హెచ్చరించారు. అలాగే మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెకు నాయుడుపేట పట్టణ ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు బాలచంగయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు, శ్రీనివాసులు, నాగరాజు రాము, వెంకటరత్నం, నెలవల మస్తానయ్య, మైలారి శ్రీనివాసులు, కర్ర లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యు టి ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** ఆత్మకూరులో బుధవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆత్మకూరు ఏ ఎస్ పేట,, మర్రిపాడు,అనంత సాగరం మండలాలతో కలుపుకొని ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రావలసినటువంటి పి.ఆర్.సి బకాయిలు డిఏ బకాయిలు ఏ పి జి ఎల్ ఐ లోన్లు బకాయిలు, పిఎఫ్ బకాయిలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూధర్నా నిర్వహించారు.ఆత్మకూరు మండల తాసిల్దారు కు వినతి పత్రం అందజేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం నుండి బిఎస్సార్ సెంటర్ వరకు ఉపాధ్యాయుల ర్యాలీ నిర్వహించారు .తదుపరి బిఎస్ఆర్ సెంటర్ నందు ఆరు గంటల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు .




ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి శివప్రసాద్ , జిల్లా కార్యదర్శి ఎం గంగాధరం . మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు ఎస్ వి . ప్రసూన , ఏఎస్ పేట యుటిఎఫ్ అధ్యక్షులు సుబ్బయ్య ,ప్రధాన కార్యదర్శి వరప్రసాద్,జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ మల్లికార్జున , అనిత , తబిత రాణి, అనంతసాగరం మండలం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి , కే పెంచలయ్య , మర్రిపాడు మండలం యుటిఎఫ్ మండల అధ్యక్షులు సుధాకర్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని నినదించారు.

## జిల్లా వైయస్సార్ సేవాదళ్ ఉపాధ్యక్షుడిగా గోపిరెడ్డి



**వింజమూరు మేజర్ న్యూస్** నెల్లూరు జిల్లా వైయస్సార్ సేవాదళ్ ఉపాధ్యక్షునిగా వింజమూరు నివాసి గోపిరెడ్డి రమణారెడ్డి ఎంపికైనట్లు వింజమూరు మండల వైసీపీ కన్వీనర్ రేవునూరిశ్రీనివాసులు రెడ్డి తెలిపారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆయన సేవలను గుర్తించి ఈ పదవికి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు గోపిరెడ్డి రమణారెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానిగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉదయగిరి నియోజకవర్గంలో పార్టీ పదవిని ఆశించకుండా పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఆయన చేసినటువంటి నాటి నుండి నేటి వరకు పార్టీ వైపు చూపు చూడకుండా కాంగ్రెస్ నుండి రాజశేఖర్ రెడ్డి తనయుడు జగన్మోహన్ రెడ్డి పార్టీని ఏర్పాటు చేసినప్పటి నుండి సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారని ఇలాంటి వ్యక్తికి పార్టీ సముచిత స్థానం కల్పించి గౌరవించడం ఆనందదాయకమని ఎంపీటీసీ సభ్యులు మాజీ మండల పార్టీ కన్వీనర్ పల్లాల కొండారెడ్డి భయపరెడ్డి విజయ్ కృష్ణారెడ్డి ఇతర వైయస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు

## బకాయిల సాధనకు పంతుళ్ళ పోరుబాట.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు బుధవారం నాయుడుపేట ఎమ్మార్వో కార్యాలయం నిరసనకార్యక్రమం చేపట్టారు.అనంతరంఎమ్మార్వో మాగర్ల రాజేంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లా డుతూ కోర్కెల కోసం కాదు బకాయిల సాధనకై పోరుబాట పట్టామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగాతాను అధికారంలోకి వస్తే ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు మెరుగైన పి.ఆర్.సి సకాలంలో డి.ఏలు విడుదల చేస్తామని మాట ఇచ్చి..నేడు అందుకు విభిన్నంగా కనీసం ఒకటో తేదీన కూడా జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల 17వ తేదీ వరకు జీతాల కోసం,పెన్షన్ల కోసంఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆగస్టు 24వ తేదీన జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమా వేశంలో సెప్టెంబర్ 2023 నాటికి అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రివర్గ ఉప సంఘం ఆర్థిక శాఖ అధికారులు ఇచ్చిన హామీ లు ఈనాటికి నెరవేరలేదన్నారు. ఫలితంగా 18 వేలకోట్లకు పైగా ఆర్థిక బకాయిలు ఉద్యోగులకు చెల్లించవలసి వస్తుందని తెలిపారు. ఒకపక్క సాక్షాత్తు ముఖ్య మంత్రి అసెంబ్లీ లో ఆర్థిక పరిస్థితి మెరుగైందని చెబుతుండగా ఆర్థి క శాఖ అధికారులు మాత్రంరాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబు తున్నారని, ఇద్దరిలో ఎవరి మాట లు విశ్వసించాలో తెలియడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధ్యాయులకు రావాల్సిన 18,096 కోట్ల రూపా యల బకాయిలు విడుదల చేయాలని,ప్రతి నెల ఉద్యోగుల కు మొదటి తేదీన జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్య క్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సి లర్ రామ్మూర్తి రాజు,జిల్లా కార్య దర్శి హరిబాబు,నాయుడుపేట అధ్యక్ష ప్రధాన,కార్యదర్శులు సుబ్బారావు,గోవర్ధన్ రెడ్డి, పెళ్ల కూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుశివ ప్రసాద్,వాసు ఓజిలి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు,ప్రభు దాస్ యుటిఎఫ్ నాయకులు చిరంజీవి,గురునాథమ్,స్నేహలతభువనేశ్వరి,శైలజ,హిమబిందు,కల్పన తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వం లో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు



**ఉదయగిరి మేజర్ న్యూస్.** రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల కంటే మిన్నగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నట్లుఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు కింద పాఠశాలలో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు కల్పించడం, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన, ఇంగ్లీష్ మీడియం, సబ్జెక్టు టీచర్ కాన్సెప్ట్ పథకాలు అమలు చేయడంతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, మిన్నగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అయన పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది పాఠశాలలో సీట్లన్నీ భర్తీ అయి, బడి మానివేసిన పిల్లలు కూడా మరలా బడిలో చేరుతున్నారన్నారు ఇప్పటివరకు జిల్లాలో రెండో విడతలో 64 కోట్లతో19168 ట్యాబులు పంపిణీ మొదలైంది అన్నారు ఒక టాబ్ బై జ్యూస్ కంటెంట్ తో కలిపి 33 వేల రూపాయలు విలువైన ట్యాబులను విద్యార్థులకు అందిస్తుందన్నారు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలపై విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాములూరి సామ్రాజ్యంవైసీపీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి జిల్లా కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ యువ నాయకులు అభినయ్ రెడ్డి ఎంపీడీవో ఈశ్వరమ్మ ఎంఈఓ టి శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు బాల కేశవులు సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి వాక్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి యస్ దాని ఉప సర్పంచ్ ముత్తుజ హుస్సేన్ సాబిర ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలకు 100 కోట్లు మంజూరు.



**కొడవలూరు మేజర్ న్యూస్.** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వివిధ క్రీడలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర బడ్జెట్ నుంచి 100 కోట్లను మంజూరు చేసినట్లు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు మండలంలోని నార్త్ రాజుపాలెం ఉన్నత పాఠశాల ఆవరణంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని లాంచరంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పాలన్న ముఖ్య ఉద్దేశంతోనే జగన్మోహన్ రెడ్డి ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులు అలానే ఉండి పోకూడదని మట్టిలో మాణిక్యాలుగా ఉండటంవల్ల వారి ప్రతిభ బయట ప్రపంచానికి తెలియడం లేదని ఈ కార్యక్రమం ద్వారా వారి ప్రతిభను వెలికి తీసి ప్రపంచానికి చాటి చెప్పాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశం అన్నారు ఎందుకోసంగా ప్రతి సచివాలయ పరిధిలో క్రీడాకారులను గుర్తించి వారికి మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్రస్థాయిలో క్రీడలను నిర్వహించి వారి ప్రతిభను వెలిగి తీయడం జరుగుతుందన్నారు ముఖ్యంగా ఈ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడిపోయిన వారు బాధపడాల్సిన అవసరం లేదని తిరిగి గెలిచేందుకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరు చలపతిరావు తహసిల్దార్ రమాదేవి ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# జగన్ రెండవసారి ముఖ్యమంత్రి కావాలని మహా రుద్రాభిషేకం.



### - సాధికారత బస్సుయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి.

**కొడవలూరు మేజర్ న్యూస్.** జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి రెండవసారి ముఖ్యమంత్రి కావాలని జనవరి 20వ తేదీన శ్రీ నారికేల్ల సమేత రసలింగేశ్వర పాదరసం మహా రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు మండలంలోని నార్త్ రాజుపాలెం లో ఉన్న విసిఆర్ అతిథి గృహం నందు బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పూజ సందర్భంగా లక్ష కొబ్బరికాయలు లక్ష రుద్రాభిషేకాలు లక్ష బిల్వార్చన , లక్ష కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పాదరసంతో ఏర్పాటు చేసినటువంటి శివలింగాన్ని ఉంచి అభిషేకాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే 40 మంది వేద పండితులతో సుదర్శన యాగం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలు కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు నే కాకుండా ప్రజలను కూడా భాగస్వామ్యం చేస్తామని ఆయన తెలిపారు ముఖ్యంగా ఈనెల 26వ తేదీన కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలో జరిగినటువంటి సాధికారత బస్సు యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఇంతటి మహెూత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశలో భాగంగా డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతి చొరవ మరువలేనిది అన్నారు ఈ సభ విజయవంతం కావడానికి ముఖ్య కారణం వీరి చలపతి రావాలని కొనియాడారు ఈ సభకు దాదాపు 25 వేల మంది ప్రజలు హాజరైనప్పటికీ పచ్చ మీడియాకు చెందిన ఏబీఎన్ ఈటీవీ వారు వ్యతిరేక అబద్ధపు వార్తలు రాయడం తగదన్నారు ఏబీఎన్ అంటేనే అబద్ధాల న్యూస్ ఛానల్ అని తెలిపారు ఇకపోతే పవన్ కళ్యాణ్ అనే వ్యక్తి పవన్ కళ్యాణిగా పేరు మార్చు కోవడం జరిగిందన్నారు ఆయన చంద్రబాబుతో తాళి కట్టించుకొని బిజెపి వారితో శోభనం చేయించుకున్నప్పుడే ఆయన పరిస్థితి ఏమిటో తెలిసిందన్నారు ముఖ్యంగా తెలంగాణలో 8 చోట్ల జనసేన అభ్యర్థులు ఎన్నికల్లో నిలబడితే ఏడు చోట్ల డిపాజిట్లు కూడా రాలేదని గుర్తు చేశారు . తెలంగాణలో పవన్ కళ్యాణ్ పరిస్థితి ఏమిటో తెలిసిపోయిందని ఇక ఆంధ్రాలో ఆయన పరిస్థితి అంతంత మాత్రమే ఉందని తెలిపారు అయితే ఏబీఎన్ ఛానల్ నిర్వాకులు రాధాకృష్ణ మాత్రం పవన్ కళ్యాణ్ చంద్రబాబు కలిసిపోయారని ఈ రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రిని పగటి కలలు కంటూ అబద్ధపు వార్తలు రాస్తున్నారని ఘాటుగా విమర్శించారు లోకేష్ చేపట్టిన యువగలములో తొలుత జనమే లేరని అయితే రాను రాను ఆ పాదయాత్ర విఫలం కావడంతో కొంతమంది జనాన్ని తీసుకువెళ్లి కాలం గడిపేరని ఆరోపించారు అలాంటివి చూపని రాధాకృష్ణ మా సభలు విజయవంతం కావడంతో కడుపుమంటతోనే ఇలాంటి అసత్య వార్తలు రాస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు ఏపీఎల్ డి ఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ డి ఏ ఏ బి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, కొడవలూరు కోవూరు బుచ్చిరెడ్డిపాలెం పట్టణ మండల కన్వీనర్లు గంధం వెంకట శేషయ్య నలుబోలు సుబ్బారెడ్డి టంగుటూరు మల్లికార్జునరెడ్డి చెర్లో సతీష్ రెడ్డి నాయకులు మోర్ల మురళి పుండ్ల అచ్యుత్ రెడ్డి కాటంరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి భరత్, తదితరులు పాల్గొన్నారు

# ఆడుదాం ఆంధ్రాలో...... క్రీడాకారులు జోష్.



**ముత్తుకూరు డిసెంబర్ 27 (మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా లో క్రీడాకారులు జోష్ లో ఉన్నారు. ఎంపిక చేయబడిన క్రీడా మైదానాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం బ్రహ్మదేవం జడ్పీ హైస్కూల్ నందు క్రీడాకారులకు బ్యాట్మెంటన్ పోటీలు జరిగినాయి. ఆడుదాం ఆంధ్ర ద్వారా ఎంపిక చేయబడిన జట్లు ఈ పోటీల్లో తలపడినాయి. పాలక పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, జమీల్, మస్తాన్, బషీర్ తో పాటు విద్యాశాఖ అదనపు ఉన్నతాధికారి హేమ సుందర్, గ్రామ సచివాలయం డిడిఓ వాసు దేవరావులు సంయుక్తంగా క్రీడాకారులను పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతియుత వాతావరణంలో క్రీడలు సాగాలని ఆకాంక్షించారు. అదే విధంగా క్రికెట్ సామాగ్రిని క్రీడాకారులకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చక్కగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ వాలంటీర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల పాలిట కల్పవల్లి శ్రీ రాజరాజేశ్వరి దేవి..

### పీఠాధిపతులు.శ్రీ రాజరాజేశ్వరానందస్వామి..

**సంగం.మేజర్ న్యూస్.** సంగం తిరుమనకొండపైవెలసియున్న శ్రీ రాజరాజేశ్వరిదేవి సమేత శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి జ్ఞానపీఠంలో మార్గశిర పౌర్ణమి సందర్భమున స్వామిఅమ్మవారి దేవి దేవీశులకు ప్రత్యేక పూజలు ఆలయంలో నవగ్రహా సకల శుభాలు కార్యసిధి కొరకు దశమహా విద్య దేవతలు శ్రీలలితాసహస్రనామ యజ్ఞము బుధవారం పీఠాధిపతులు శ్రీ రాజా రాజేశ్వర ఆనంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు ధ్యానం ప్రాణాయామ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పీఠాదిపతులు భక్తులను ఉద్దేశించి అనేక జ్ఞానభోద చేసి నారు. ప్రజలు సంసారములో రాజయోగంలో ఉంటూ భక్తి జ్ఞాన ధ్యాన ప్రాణాయామములద్వారా ఆరోగ్యం,



అత్మ జ్ఞానం ఆనంద%శీ% పొందవచ్చు, అని తెలిపారుశ్రీ రాజరాజాశ్వరి దేవి పూజించిన వారికిఅపారమైన కరుణను కురిపిస్తుందని భక్తులకుకోర్కెలు తీర్చి కన్నబిడ్డలవలె కాపాడుతుందన్నారు.

### గుండెపోటుతో అంగన్వాడి టీచర్ మృతి..

### 10 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి..

**సంగం.మేజర్ న్యూస్.** సంగం మండలం తరుణవాయి గ్రామంలోని దాసర పాలెం లో వనమ్మ అనే అంగన్వాడీ టీచర్ గుండె పోటుతో బుధవారం మృతి చెందింది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీ టీచర్ల సమ్మెలో భాగంగా ఆమె సమ్మె కు వెళ్లే క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలింది .వెంటనే పక్కనే ఉన్న అంగన్వాడీ ఆయా కార్యకర్త అంగన్వాడి టీచర్ భర్తకి ఫోన్ చేయగా వెంటనే ఆయన వాహనంలో బుచ్చిరెడ్డిపాలెం వైద్యశాలకు తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అంగన్వాడి టీచర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు ఉన్నాయి. మండలంలోని అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ టీచర్ వనమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వనమ్మ ప్రతిరోజు అంగన్వాడీ టీచర్ల సమ్మెకు హాజరయ్యేదని వారు అన్నారు. ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం తో పాటు రెండు నెలలు జీతాలు ఇవ్వదని మానసిక ఒత్తిడితోనే ఆమె చనిపోయిందని వారు వాపోయారు. ప్రభుత్వం మృతి చెందిన అంగన్వాడీ టీచర్ వనమ్మకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# ఉధృతమవుతున్న అంగన్వాడీల ఉద్యమం

## అయ్యోధ్య కరసేవకులకు సన్మానం

### జన్మ ధన్యమన్నకరసేవకులు

### మీ పోరాటం ఆదర్శమన్న బిజెపి నేత "కంది'



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆత్మకూరు లోని పంటవీది రామాలయం లో బుధవారం గతంలో అయోధ్యలో కరసేవకు వెళ్లిన కరసేవకులకు సన్మానం చేసి,వారి అనుభవాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అయోధ్య రామ మందిర నిర్మాణం కోసం రెండు సార్లు కరసేవ జరిగింది అని,మొదటి సారి వెళ్లేటప్పుడు మళ్ళీ తిరిగి వస్తామో,రామో తెలియదని, కాని రామ మందిర నిర్మాణం లో నేను పాల్గొనాలి అని ఏది ఏమైనా వెళ్లాల్సిందే అని 5లక్షల మంది ఆ రోజు అయ్యోధ్య కి వెళ్లామని కరసేవకులు వాళ్ళ అనుభవాలు తెలియజేశారు. అనంతరం వారికి సన్మానం చేసి మీ లాంటి వారు చేసిన పోరాటం వలనే జనవరి 22వ తేది కి కల సాకారం కాబోతుందని, ఆ ఘడియల కోసం యావత్ హిందూ సమాజం ఎదురుచూస్తుందని రామ రాజ్యం కల సాకారం కాబోతుంది అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జి రెడ్డి,కిసాన్ మోర్చ నాయకులు సుధాకర్ రెడ్డి,ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ మల్లిఖార్జున రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, రమణప్పనాయుడు, పట్టణ అధ్యక్షుడు కరటంపాటి సుధాకర్,రూరల్ మండల అధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు యానాది రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో లెప్రసీ సర్వే ప్రారంభం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అనూష కుమారి మరియు డాక్టర్ దేవానంద్ ల ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల రూరల్ పరిధిలో అన్ని గ్రామాలలో బుధవారం కుష్టు వ్యాధి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఆశా వాలంటీర్లు మరియు వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి ఎవరికైనా కుష్టు వ్యాధికి సంబంధించిన స్పర్శ లేని మరియు పాలిపోయిన మచ్చలు ఉంటే వాటిని గుర్తించి కుష్టి వ్యాధి నివారణకు చర్యలు తీసుకుని ఎవరికైనా కుష్టు వ్యాధి అని నిర్ధారణ అయితే వారికి సకాలంలో మందులు ఇచ్చి చికిత్స చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉండే ప్రజలకు కుష్టి వ్యాధి గురించి అవగాహన కలుగజేశారు ఈ కార్యక్రమంలో ఆశావాలంటీర్లు మరియు సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది మరియు ఆశా వాలంటీర్లు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ధర్నా

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వం అంగన్వాడీలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం ఆమోదించినందున వారు తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మకూరులో న్యాయమైన కోర్కెల సాధన కోసం చేపట్టిన నిరవదిక సమ్మె బుధవారానికి 16వ రోజుకు చేరుకొని కొనసాగుతుంది. వారంతా స్థానిక ఐ సి డి ఎస్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సి ఐ టి యు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మెకు సి పి ఎం, తెలుగుదేశం, జనసేన, బి జె పి, కాంగ్రెస్ పార్టీలు, వివిధ ప్రజా, ఉద్యోగ సంఘాలు మద్దతిచ్చారు. కాగా మంగళవారం ప్రభుత్వం యూనియన్ ల ప్రతినిధులతో జరిగిన చర్చలు విఫలమయ్యాయి, వారి జీతాలు పెంచేందుకు ససేమిరా అన్నారు దాంతో నిరవధిక సమ్మె కొనసాగించాలని, ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు వివిధ రకాల నిరసనలు తెలిపిన అంగన్వాడీలు బుధవారం రాష్ట్ర పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కార్యాలయం ఎదుట వందలాదిమంది అంగన్వాడీలు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి కార్యాలయం ప్రతినిధికి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ కార్యదర్శి పి. రాధ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. సమాజానికి విశేష సేవలందిస్తున్న అంగన్వాడీ లు కనీస వేతనాలు చెల్లించాలని సమ్మె చేస్తుండగా ప్రభుత్వం కోర్కెలను ఆమోదించకుండా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడం, సచివాలయం సిబ్బందిచే నామమాత్రంగా కేంద్రాలను నడపడం దుర్మార్గమని వారు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విమర్శించారు. వారి సమ్మెతో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కు సేవలు నిలిచిపోయాయని జనాలు పేర్కొన్నారు. అంగన్వాడీలు మాత్రం తమ న్యాయమైన కోర్కెలు ఆమోదించేంతవరకు సమ్మెను విరమించబోమని చెబుతుండాగా తాము సంపూర్ణ మద్దతిస్తామని వివిధ పార్టీలవారు, సంఘాలవారు వెల్లడించారు. ఇప్పటికైనా అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు హాజరత్తయ్య, నాగయ్య, సి పి ఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ కార్యదర్శి పి. రాధ, సెక్టార్ లీడర్లు రమణమ్మ, సుప్రజ మస్తానమ్మ, పద్మావతి, సుప్రజ, విజయలక్ష్మి, విజయమ్మ, రూతమ్మ, జమీల, పుష్పకళ, ఆత్మకూరు, ఏ ఎస్ పేట, చేజర్ల, సంగం మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య "బొమ్మిరెడ్డి" చిన్నారి శ్రేన జన్మదినవేడుకలు





### పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో అత్యంత ప్రతిష్టాత్మకమైన రాజకీయ,వైద్యసేవారంగ కుటుంబమైన బొమ్మిరెడ్డి వంశ చిన్నారి శ్రేన నాలుగవ జన్మదినోత్సవ వేడుకలను అత్యంత ఆనందోత్సాహాలమధ్య జరుపుకున్నారు. డాక్టర్ బొమ్మిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి(లేట్)ాడాక్టర్ షకీలా దంపతుల కుమారుడు, యువపారిశ్రామికవేత్త బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డిాగీతికల కుమార్తె బొమ్మిరెడ్డి శ్రేన నాలుగవ జన్మదినోత్సవం మంగళవారం కాగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిల మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి శ్రేన తన జన్మదినోత్సవకేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్‌కామేశ్వరి, ఉపాధ్యాయినిలు, అతిథులుగా పాల్గొన్నవారు శ్రేనకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, ఆమేరకు భగవంతుని కరుణాకటాక్షాలు ఉండాలని వారంతా ఆశీర్వదించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ కామేశ్వరి అభ్యర్ధన మేరకు పాఠశాలకు బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డిాగీతిక దంపతులు తరపున డాక్టర్ ఏ.షకీలా విరాళంగా ఒక అధునాతనమైన మైక్‌సెట్, సౌండ్‌బాక్సులను అందజేశారు. డాక్టర్ షకీలా, తారక్‌నాథ్‌రెడ్డి , గీతికలకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో చిన్నారి శ్రేన నానమ్మ డాక్టర్ షకీలా, తల్లి గీతిక, డాక్టర్ షకీలా కుమార్తె ప్రణవి, స్థానిక రెడ్‌క్రాస్‌సొసైటి చైర్మెన్ మొహ్మద్ సాధిక్‌హుస్సేన్, జనవిజ్ఞానవేదిక నాయకులు హెచ్.హరికృష్ణ, మురళీకృష్ణ, స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల పేరెంట్స్‌కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

## 9వ డివిజన్ లో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన-సిటీ ఎమ్మెల్యే అనిల్.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని 9వ డివిజన్ కుసుమ హరిజనవాడ, నజీరుతోట, ఎఫ్.సి.ఐ. కాలనీ ప్రాంతాలకు సంబంధించి రూ.90 లక్షలతో నిర్మిస్తున్న సి.సి. డ్రెయిన్లు, సి.సి. రోడ్లకు నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ స్థానిక డివిజన్ లోని రంగనాథపురంలో త్వరలో డ్రెయిన్ పనులను ప్రారంభిస్తామని, ఎక్కడెక్కడ డ్రెయిన్ పనులు పెండింగ్ లో వున్నాయో అన్నింటినీ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్, శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ వంగాల శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏపీలో వాలంటీర్ల నిరసనలు

### పాలు పోసి పెంచిన పాము కాటేస్తాది అన్నట్లు వాలంటరీల విధానం.



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** పాలు పోసి పెంచిన పాము కాటేస్తది అన్నట్టు..సీఎం జగన్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వాలంటీర్ వ్యవస్థని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వానికి సంబంధించిన అన్నీ సేవలు వాలంటీర్లు ఇంటికి వచ్చి మరీ అందిస్తారు.నెల నెల పింఛన్లు,మరియు ప్రభుత్వానికి సంబంధించిన ఏ పథకం అయినా కూడా వాలంటీర్లు చేస్తారు. దీనికి సీఎం జగన్ ఒక్కో వాలంటీర్ కి 5 వేల రూపాయిలు ఇస్తాడు. కానీ వాలంటీర్లు మాకు ఆ జీతం సరిపోవట్లేదు అని, ప్రభుత్వ ఉద్యోగం అని వేరే పనులు కూడా ఒప్పుకోకుండా వాలంటీర్ గా పనిచేస్తున్నాం అని , మాకు జగన్ అన్యాయం చేస్తున్నాడు అంటూ గతం లో నిరసన కార్యక్రమాలు చేసారు. కానీ జగన్ వాలంటీర్ అంటే ఎలాంటి జీతం తీసుకోకుండా ప్రభుత్వం కోసం స్వచ్ఛందం గా పని చేసేవాళ్ళు అని అర్థం, గతం లో ఏ ప్రభుత్వం కూడా అందుకు జీతం ఇచ్చేది కాదు, మన ప్రభుత్వం ఇస్తుంది, అది అర్థం చేసుకోకుండా ప్రభుత్వాన్ని నిందించడం బాధాకరం అని అప్పట్లో చెప్పుకొచ్చాడు.ఈ సమస్య సర్దుకుంటుంది అనుకునేలోపు మళ్ళీ వాలంటీర్ల తిరగబడడం ప్రారంభించారు, గత కొద్ది రోజుల నుండి ఆంధ్ర లో పలు జిల్లాలలో సమ్మెలు నిర్వహిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం ని బహిష్కరించారు. అసలే సవా లక్ష నెగటివిటీలతో కొట్టుమిట్టాడుతున్న వైసీపీ ప్రభుత్వం కి ఇప్పుడు వాలంటీర్ల సమస్య పెద్ద తలనొప్పిగా మారింది. ఒకపక్క ఆరోగ్య శ్రీ పథకం ఆగిపోయింది, మరో పక్క వాలంటీర్ల సమ్మె..ఎన్నికలకు మూడు నెలల ముందు ఇలా జరగడం వైసీపీ కి పెద్ద మైనస్..దీనిని జగన్ ఎలా అధిగమిస్తాడో చూడాలి.

## సాధికారత బస్సుయాత్ర అట్టర్ ప్లాప్



**కొడవలూరు మేజర్ న్యూస్.**కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలో 26వ తేదీ జరిగిన సామాజిక సాధికారత బస్సు యాత్ర అట్టర్ ప్లాప్ గా ముగిసిందని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు నార్త్ రాజుపాలెంలోని కళ్యాణమండపంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సాధికారత సభలో జిల్లా మంత్రి జిల్లా ఎంపీ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కనిపించలేదని వారు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు అంతేకాకుండా ఈ సభకు జనం సరిగా రానీ కారణంగా అట్టర్ ప్లాప్ గా ముగిసిందని తెలిపారు ఈ విషయాన్ని కొన్ని చానల్ కొన్ని దినపత్రికల ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సామాజిక సాధికారత బస్సుయాత్రను రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కొన్ని నియోజకవర్గాలు తిప్పేటటువంటి అర్హత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేదని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు

## స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాల భవనాలను పరిశీలించిన కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** శాసన సభ, పార్లమెంట్ ఎన్నికలు 2024లో జరగనున్న నేపధ్యంలో ముందస్తు ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం. హరి నారాయణన్, జిల్లా ఎస్.పి తిరుమలేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్, ఈఆర్ఓ లతో కలసి బ్యాలెట్ బాక్స్ లు బద్రపర్చుటకు (స్ట్రాంగ్ రూము) మరియు కౌంటింగ్ ఏర్పాట్లకు అనువైన భవనాలను బుధవారం పరిశీలించారు.తొలుత నెల్లూరు కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించి బ్యాలెట్ బాక్స్ లు బద్రపర్చుటకు మరియు కౌంటింగ్ ఏర్పాట్లకు అవసరమైన రూములను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం డి.కె. డబ్ల్యూ కళాశాల ను సందర్శించి స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ ఏర్పాట్లు నిమిత్తం అవసరమైన రూములను పరిశీలించారు. రెండు కళాశాలలకు సంబంధించి సమగ్ర వివరాలతో నివేదికను తయారు చేసి ఎన్నికల కమీషన్ కు పంపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, జిల్లా ఎస్.పి తిరుమలేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్, ఈఆర్ఓలు, పోలీసు అధికారులతో సమావేశమై 2024 లో పార్లమెంట్, శాసన సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల లొకేషన్, రూట్ మ్యాపింగ్ ప్రక్రియ తదితర అంశాలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు పై క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈఆర్ఓ లు, సంబంధిత పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి రూట్ మ్యాపింగ్ ప్రక్రియ ఎన్నికల మార్గదర్శకాలను పాటిస్తూ చేపట్టాలన్నారు. జిల్లాలో పెండింగ్ లో వున్న క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ను 2024 జనవరి, 12వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఎన్నికల కమీషన్ ఆదేశించినందున, జిల్లాలో పెండింగ్ లో వున్న క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ప్రక్రియపై ఈ ఆర్ ఓ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంబంధిత బిఎల్ఓ లను ప్రతి రోజు మానిటరింగ్ చేస్తూ క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ప్రక్రియ నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిఎమ్ లపై ప్రజల్లో అవగాహన నిమిత్తం ప్రతి నియోజక వర్గానికి ఈవిఎమ్ లను పంపడం జరిగిందని, ఈ అవగాహన ప్రక్రియ పై షెడ్యూల్ ను రూపొందించి షెడ్యూలు ప్రకారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడంతో పాటు రాజకీయ పార్టీ ల వారికి కూడా తెలియచేయాలని కలెక్టర్, ఈఆర్ఓ లను ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఆర్ఓ లు నెల్లూరు మున్సిపల్ కమీషనర్ వికాస్ మర్మత్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, నుడా విసి బాపిరెడ్డి, నెల్లూరు, ఆత్మకూరు ఆర్.డిఓ లు మాలోల, మధులత, తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ ఓబులలేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమ్ కుమార్, కావలి ఏఈ ఆర్ ఓ మాధవరెడ్డి, డిఎస్పిలు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటలో అంగన్వాడిల భారీ ర్యాలీ

### జగనన్నా.. మా మొర ఆలకించన్నా

### అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు వేడుకోలు



**కోట, మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట మండల కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు జగనన్నా.. మా మొర ఆలకించన్నా అంటూ బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి పట్టణం లోని గాంధీబొమ్మ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ అంగన్వాడీ అసోసియేషన్ సభ్యులు పద్మలీల మాట్లడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ కార్యకర్తల, సహాయకుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా.. మా సమస్యలు పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని అనేక సమస్యలను పరిష్కరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ ల సమస్యలను కూడా పరిష్కరిస్తారని.. మీ గొప్ప మనసును చాటుకుంటారని మేము వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అసోసియేషన్ సభ్యులు పద్మలీల, విజయమ్మ కోట,వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు రావాల్సిన రూ. 18,096 కోట్ల బకాయిలు విడుదల





### కోర్కెల కోసం కాదు బకాయిల సాధనకై యుటిఎఫ్ పోరుబాట.

### ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలి యుటిఎఫ్ డిమాండ్.

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు బుధవారం నాయుడుపేట ఎమ్మార్వో కార్యాలయం నిరసనకార్యక్రమం చేపట్టారు.అనంతరంఎమ్మార్వో మాగర్ల రాజేంద్రకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లా డుతూ కోర్కెల కోసం కాదు బకాయిల సాధనకై పోరుబాట పట్టామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగాతాను అధికారంలోకి వస్తే ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు మెరుగైన పి.ఆర్.సి సకాలంలో డి.ఏలు విడుదల చేస్తామని మాట ఇచ్చి..నేడు అందుకు విభిన్నంగా కనీసం ఒకటో తేదీన కూడా జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి నెల 17వ తేదీ వరకు జీతాల కోసం,పెన్షన్ల కోసంఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆగ స్టు 24వ తేదీన జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమా వేశంలో సెప్టెంబర్ 2023 నాటికి అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రివర్గ ఉప సంఘం ఆర్థిక శాఖ అధికారులు ఇచ్చిన హామీ లు ఈనాటికి నెరవేరలేదన్నారు. ఫలితంగా 18 వేలకోట్లకు పైగా ఆర్థిక బకాయిలు ఉద్యోగులకు చెల్లించవలసి వస్తుందని తెలిపా రు.ఒకపక్క సాక్షాత్తు ముఖ్య మంత్రి అసెంబ్లీ లో ఆర్థిక పరిస్థితి మెరుగైందని చెబుతుండగా ఆర్థి క శాఖ అధికారులు మాత్రంరాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్నారని..ఇద్దరిలో ఎవరి మాట లు విశ్వసించలో తెలియడం లేదన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధ్యాయులకు రావాల్సిన 18,096 కోట్ల రూపా యల బకాయిలు విడుదల చేయాలని,ప్రతి నెల ఉద్యోగుల కు మొదటి తేదీన జీతాలు చెల్లించాలని కోరారు.ఈ కార్య క్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సి లర్ రామ్మూర్తి రాజు,జిల్లా కార్య దర్శి హరిబాబు,నాయుడుపేట అధ్యక్ష ప్రధాన,కార్యదర్శులు సుబ్బారావు,గోవర్ధన్ రెడ్డి, పెళ్ల కూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుశివ ప్రసాద్,వాసు ఓజిలి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు,ప్రభు దాస్ యుటిఎఫ్ నాయకులు చిరంజీవి,గురునాథమ్, స్నేహలతభువనేశ్వరి,శైలజ,హిమబిందు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# అసాధారణ నైపుణ్యాన్ని వెలికి తీసే ఆడదాం ఆంధ్రాలో యువత భాగస్వామ్యంపై హర్షం.

## క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఏఎస్ఐ నాగేశ్వరరావు.



**చిట్టమూరు మేజర్ న్యూస్** యువతలో అసాధారణ నైపుణ్యాలను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో యువత భాగస్వామ్యం కావడం హర్షనీయమని పలువురన్నారు.బుధవారం మండలంలోని చిట్టమూరు,కోగిలి సచివాలయాలలో నిర్వహించిన క్రీడల్లో స్థానిక ఎస్సై కామినేని గోపి ఆదేశాల మేరకు చిట్టమూరు ఏఎస్ఐ నాగేశ్వరరావు,పోలీసులు యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.క్రీడా స్ఫూర్తి కలిగి, ప్రతిభావంతులైన గ్రామీణ ప్రాంత యువతను గుర్తించి జాతీయ,అంతర్జాతీయ స్థాయి గుర్తింపు,అవకాశాలను అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని అంతటా జయప్రదం చేయాలన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి,క్రమశిక్షణ,అంకితభావం, క్రీడాస్ఫూర్తికి ఆటలు దోహదపడతాయన్న పలువురు ఆయా గ్రామాల సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న క్రీడా సంబురాల్లో యువత భాగస్వామ్యమై రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయాసచివాలయాల సిబ్బంది,యువకులు, పలువురు పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే సమ్మె ఉధృతం చేస్తాం.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరులో ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మె బుధవారానికి రెండవ రోజుకు చేరుకుంది. సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు వంద వాసినాగరాజుమాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆకలి పస్తులతో చాలీచాలని జీతాలతో నిరవధిక సమ్మెలు చేస్తున్న కార్మికులను పక్కనపెట్టి, ఆడుదాం ఆంధ్రా వంటి కార్యక్రమాలకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ ఆంధ్ర లో ఉన్న ప్రజలు ఆకలి దప్పులతో నిరసనలు తెలియజేస్తుంటే పట్టించికోకపోవడం చాలా దుర్మార్గమని, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఉదయం నాలుగు గంటలకి నిద్రలేచి ఊరువాడ శుభ్రం చేస్తూ ప్రజలందరికి ఆరోగ్యాలు కాపాడుతున్నా కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదని, వీరికి సరైన వేతనాలు సకాలంలో ఇవ్వకుండా చేయడం సరైన పద్ధతి కాదని, కరోనా సమయంలో సీ.ఎం. జగన్ మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులు చేసే పని ఎవరు చేయలేరని, ప్రాణాలు తెగించి ప్రజలు ఆరోగ్యాలను కాపాడిన దేవుళ్ల తో సమానమని చెప్పడం జరిగిందని, ఇప్పుడు వాళ్ల సమస్యలను పక్కన పెట్టడం మంచిది కాదని, కార్మికులందరినీ పేర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని, కార్మికులకు 010 జీవోను తప్పనిసరిగా అమలు చేయాలని, అదేవిధంగా రిటైర్మెంట్ అయిన కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు నిరవధిక సమ్మె చేస్తున్న శిబిరం వద్దకు కాంగ్రెస్ పార్టీ తిరుపతి డి.సి.సి అధ్యక్షులు ప%శీ%టా శ్రీనివాసులురెడ్డి, సర్వేపల్లి ఇన్చార్జి పూల చంద్రశేఖర్, స్టేట్ కోఆర్డినేటర్ రావూరు బ్రహ్మయ్య, గూడూరు నియోజకవర్గ చైర్మన్ గుంటమడుగు సుబ్బరామరాజు, సెక్రటరీ వేమయ్య తదితర నాయక బృందం వచ్చి తమ పూర్తి సంఘీభావం తెలియజేస్తూ ప్రభుత్వం వెంటనే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు వంద వాసి నాగరాజు, రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి రమణయ్య, మున్సిపల్ జిల్లా కార్యదర్శి బి. గోపీనాథ్, శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు బి.ప్రభావతి, కార్యదర్శి ఎం.సంపూర్ణమ్మ, మురళి, బి. రమేష్, ధారా కోటేశ్వరరావు,(పి.పి) తదితరులు పాల్గొన్నారు..

# మెగాస్టార్ చిరంజీవి సూపర్ హిట్ యాక్షన్ డ్రామా ఇంద్ర, 8 ఏళ్ల తర్వాత మళ్లీ మీ జీ సినిమాలులో!




నెల్లూరు, 27 డిసెంబర్ 2023:తెలుగు టెలివిజన్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ గల ఛానల్జీ సినిమాలు. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ సినిమాలు మెగా బ్లాక్బస్టర్ మూవీ 'ఇంద్ర'తో ఈ ఏడాదిని ఘనంగా ముగించేందుకు సిద్ధమైంది. ఇంద్ర సినిమా విడుదలైఘనవిజయం సాధించి రెండు దశాబ్దాలు పూర్తయింది. మెగాస్టార్ చిరంజీవి, సోనాలీ బింద్రేజంటగా నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ ఇంద్ర, డిసెంబర్ 30న సాయంత్రం 6 గంటలకు జీ సినిమాలులో!

ఎనిమిదేళ్ల తర్వాత మరోసారి బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు జీ సినిమాలు వేదికగా ఇంద్ర సినిమా ప్రసారం కానుంది. వైజయంతీ మూవీస్సమర్పణలో బి.గోపాల్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ప్యాక్డ్ చిత్రం ఇంద్ర. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విడుదలై 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మరోసారి మెగాస్టార్ చిరంజీవి, సోనాలి బింద్రే నటించిన ఈ సినిమా విజయాన్ని అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు. రాయలసీమలోని ఫ్యాక్షన్ కుటుంబానికి చెందిన టాక్సీ డ్రైవర్ శంకర్ నారాయణ్ (చిరంజీవి పాత్ర) చుట్టూ తిరిగే ఈ చిత్రం సమాజంలో లోతుగా పాతుకుపోయిన శత్రుత్వాన్ని అంతం చేసేందుకు ఇంద్రసేనా రెడ్డి చేసిన ప్రయత్నాన్ని చక్కగా చూపిస్తుంది. క్షమాగుణం, సయోధ్య, న్యాయం యొక్క ఇతివృత్తాలే ప్రధాన కథాంశంగా ఈ చిత్రం రూపొందింది. ఈ సినిమా మూడు నంది అవార్డులను గెలుచుకుంది.ఉత్తమ నటుడి విభాగంలో చిరంజీవి ప్రశంసలు అందుకున్నారు.

## ఆప్కాబ్ చైర్మన్ పదవీకాలం పొడిగింపు.



**విడవలూరు మేజర్ న్యూస్.** ఆప్కాబ్ చైర్మన్ పదవీ కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని బుధవారం చైర్మన్ కొండూరు అనిల్ బాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో గత నాలుగు సంవత్సరాల నుంచి రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్గా పనిచేస్తున్నట్లు తెలిపారు ఈ సమయంలో తాను మత్స్యకారులకు అందుబాటులో ఉండి వాళ్ళ అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు దీనిని దృష్టిలో ఉంచుకొని తన పదవీ కాలాన్ని మరోసారి పొడిగించినట్లు ఆయన తెలిపారు తనపై నమ్మకం ఉంచి మరోసారి తనను ఆప్కాబ్ చైర్మన్గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తన పదవీకాలం పొడిగింపుకు సహకరించిన మంత్రి అప్పలరాజు జిల్లా ఎమ్మెల్యేలు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అనిల్ కుమార్ యాదవ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సంజీవయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న కాలంలో మత్స్యకారులకు మరో అంత అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి బాటలు వేస్తారని తెలిపారు అలాగే ఇతర రాష్ట్రాల నుంచి మన సముద్రతీరంలో చొరబడి మన మత్స్యకారుల సంపదను దోచుకుంటున్న విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రులతో దృష్టికి తీసుకెళ్లి వారి నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## సామాన్యుడి అభివృద్ధి ఆమ్ ఆద్మీ తోనే సాధ్యం.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.**ఆమ్ ఆద్మీ పార్టీ ద్వారానే సామాన్యుడి అభివృద్ధి సాధ్యమవుతుందని గూడూరు నియోజకవర్గ ఆఫ్ పార్టీ కన్వీనర్ ఎంత్రపాటి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారంగూడూరు పట్టణంలో సామాన్యుడిశంఖరావం ప్రజా చైతన్య యాత్ర 2వ రోజు ప్రచారంనిర్వహించారు.ఈప్రచారంలోభాగంగా నియోజకవర్గ కన్వీనర్ మాట్లాడుతూఆమ్ ఆద్మీ పార్టీ ద్వారా మాత్రమే సామాన్యుడు అన్నివిధాలుగా అభివృద్ధి సాధించ గలదని వెల్లడించారు. దేశంలో నీతి, నిజాయితీకి పెద్ద పీట వేసి రెండు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన ఘనత ఒక్క ఆమ్ ఆద్మీ పార్టీకిమాత్రమేదక్కుతుందన్నారు. అలాంటి పార్టీ పరిపాలనను మన రాష్ట్రంలోనూ తెప్పించుకోవాల్సిన బాధ్యతమనందరిపైనాఉందన్నారు. సామాన్యులు సారథులు కావడం ద్వారా మాత్రమేసమస్యల పరిష్కారంసాధ్యపడుతుందన్నారు ..నిరుద్యోగ యువతి యువకులు ఈరోజున పడుతున్న కష్టం అంతా ఇంతా కాదని అన్నిటిని దృష్టి లో పెట్టుకుని యువత ఆలోచన చేయాలిఅనికోరారు.ఈసందర్భంగా గూడూరు పాత బస్టాండ్ దగ్గర పార్టీ విధానాలపై అవగాహన కల్పిస్తూ వాలంటరీ మ్యాపింగ్ చేపట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి అన్నాభిషేకం...

**సంగం. మేజర్ న్యూస్.**సంగం సంగమేశ్వరాలయం లో శివ ముక్కోటి సందర్భంగా స్వామి వారికి వైభవంగా అన్నాభిషేకం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.వేద పండితుల మంత్రాలతో స్వామి వారికి అన్నాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయంలో ఉన్న పాతాళ శివలింగం వద్ద కూడా అన్నం తో అభిషేకాన్ని నిర్వహించి..అనంతరం అభిషేకం చేసిన అన్నాన్ని ఊరేగింపు గా పెన్నానది వద్దకు తీసుకెళ్లి నది లో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కంటాబత్తిన శ్రీహరి రెడ్డి,వినోద్ కుమార్ రెడ్డి దంపతులు ఉభయకర్థలుగా వ్యవహరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

# అధికారులు,ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి.



మిచాంగ్ తుఫాను పరిస్థితిపై సర్వసభ్య సమావేశంలో చర్చ.

**చిట్టమూరు మేజర్ న్యూస్** అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి పనిచేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు సన్నారెడ్డి విజయలక్ష్మి కోరారు. బుధవారం చిట్టమూరు శ్రీ శక్తి భవనంలో ఎంపీడీవో షాలేట్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ విజయలక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించారు.శాఖల వారీగా అధికారులతో సమీక్షలు నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళికలు రూపొందించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో మిచాంగ్ తుఫాను పరిస్థితులపై చర్చించారు. మల్లాం నుండి తిరుపతి వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరిన ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బద్దిగ వెంకటరమణయ్య,రాయపు సుబ్బమ్మ,జడ్పిటిసి చిప్పల వెంకటయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె మస్తాన్ సాహెబ్, తహసిల్దార్ విజయలక్ష్మి, ఈఓపీఆర్డీ మనోహర్ గౌడ్,అన్ని శాఖల అధికారులు,ఎంపీటీసీలు, సర్పంచులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

# నమ్మక ద్రోహనికి బ్రాండ్ అంబాడ్సర్ సియం జగన్ : నెలవల



### చెంబడిపాలెంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ

### ముఖ్య అతిధిగా పాల్గొన్న నెలవల

### పెద్దఎత్తున్న పాల్గొన్న నాయకులు కార్యకర్తలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**నమ్మక ద్రోహనికి బ్రాండ్ అంబాడ్సర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ అని దానికి ఉదాహరణ నేనే అని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.మండలంలోని చెంబడిపాలెం గిరిజన కాలనీ లో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అయోమయంలో ఉంటే సియం జగన్ మాత్రం క్రికెట్ ఆడుకుంటున్నారని మండిపడ్డారు.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి 4 సంవత్సరాలు గడచినా రాష్ట్రములో ఎక్కడా కూడ అభివృద్ధి జరగలేదని తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు జాబ్ క్యాలెండరు,3000 పింఛన్ 45 ఏళ్లకే మహిళలకు పింఛన్ , మెగా డిఎస్సి, ప్రత్యేక హెూదా అన్ని గంగలో కలిసాయని తెలిపారు. రాష్ట్రములో అంగన్వాడీ సిబ్బంది ప్రతిరోజు సమ్మెలు జరుపుతున్న ప్రభుత్వంకి ఏ మాత్రం కూడ చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మునిసిపాలిటి సిబ్బంది ఏకంగా వాలంటీర్స్ కూడ నిరసనలు చేస్తున్నారని వారు తెలిపారు.రానున్న రోజుల్లో ఇలాంటి ముఖ్యమంత్రి ని మరోమారు గెలిపించుకుంటే రాష్ట్రము అదోగతి అవుతుందని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం ప్రతి గడపకు వెళ్లి బాబు ప్రవేశ పెట్టిన ఆరు పథకాలను ప్రజలకు కరపత్రాల రూపంలో అందించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మురళికృష్ణా రెడ్డి,టీడీపీ జిల్లా రైతు కార్యదర్శి నూతలపాటి వరప్రసాద్ నాయుడు, రైతు నిర్వాహక కార్యదర్శి వట్టి కుండల శేఖర్ నాయుడు,నాయకులు దామెర ప్రసాద్ నాయుడు,సిద్దలయ్య నాయుడు,వేంపల్లి వెంకటేశ్వర్లు, కె వి నాయుడు, గురవయ్య,తాళ్ల యుగంధర్, నియోజకవర్గ ఐ టీడీపీ అధ్యక్షులు గోపాల్ కృష్ణా, మండల ఐ టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసులు గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత వ్యక్తి అరెస్ట్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట పట్టణంలోని మల్లాం జంక్షన్ వద్ద బుధవారం నాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడులలో నాలుగు టన్నుల అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నారు. నాయుడుపేట మండలం విన్నమాల గ్రామానికి చెందిన బండి. సురేష్ సన్నాఫ్ వెంకటయ్య అనే వ్యక్తి ట్రాక్టర్ లో ఎలాంటి బిల్లు లేకుండా అక్రమంగా తీసుకొని తరలించుకున్న గా అధికారులు పట్టుకొని ట్రాక్టర్ ను సీజ్ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ బండి. సురేష్ ను అదుపులోకి తీసుకున్న సెబ్ అధికారులు తదుపరి చర్యలను తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా సబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ యు వి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని ఇలాంటి అక్రమార్కుల కదలికలపై నిఘా పెంచి ఉన్నామని హెచ్చరించారు. ఈ దాడులలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ పి. సుకుమార్ కానిస్టేబుళ్లు పి. వెంకటేశ్వర్లు, ఎన్. గోపాలకృష్ణ మొదలగు సెబ్ అధికారులు పాల్గొన్నారు.

# కోటలో అంగన్వాడిల భారీ ర్యాలీ

### జగనన్నా.. మా మొర ఆలకించన్నా

### అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు వేడుకోలు

**కోట, మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట మండల కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు జగనన్నా.. మా మొర ఆలకించన్నా అంటూ బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి పట్టణం లోని గాంధీబొమ్మ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ అంగన్వాడీ అసోసియేషన్ సభ్యులు పద్మలీల మాట్లడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ కార్యకర్తల, సహాయకుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా.. మా సమస్యలు పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని అనేక సమస్యలను పరిష్కరించిన



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ ల సమస్యలను కూడా పరిష్కరిస్తారని.. మీ గొప్ప మనసును చాటుకుంటారని మేము వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అసోసియేషన్ సభ్యులు పద్మలీల, విజయమ్మ కోట,వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు పాల్గొన్నారు.

# కులవృత్తికి చట్ట భద్రత కల్పించాలి బాల గురుస్వామి



**కావలి మేజర్ న్యూస్:** గుణదల గంగిరెడ్డుల దెబ్బలో నాయి బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం మరియు సంగీత పాఠశా పాఠశాల నందు బుధవారం రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి బాల గురుస్వామి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, కులవృత్తికి చట్టబద్రత కల్పించాలి. మొబైల్, సంచారబార్బర్ షాపులకు ప్రాధాన్యత ఇవ్వాలి దేవాలయాల్లో పనిచేసే క్షురకులు, భజంత్రీలను పర్మినెంట్ చేయాలి అనే విధంగా వారి కోరికలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణులు ఐక్యత కలిగి ఉంటే అదే మహాబలము ఏదైనా సాధించవచ్చు అని ప్రభుత్వ మెడలు వంచాలంటే నాయి బ్రాహ్మణుల ఐక్యతతోనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి భారీ ఎత్తున నాయి బ్రాహ్మణులు నాయకులు సంఘ సభ్యులు భారీ ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో నలుమూలల నుంచి వచ్చిననాయి బ్రాహ్మణ నాయకులు యువతి, యువకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## లెప్రసీపై ప్రజలు జాగ్రత్తగా ఉండండి- డాక్టర్ స్వప్న



**సీతారామపురం మేజర్ న్యూస్** లెప్రసీ వ్యాధిపై మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారిని స్వప్న తెలిపారు. ఐదో విడత లేప్రసి సర్వేలో భాగంగా సీతారాంపురంలోని బెస్త కాలనీలో ఇంటింటి ని పరిశీలించి లేప్రసి లక్షణాలను సర్వేలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ లెప్రసీ అనే వ్యాధి ఇన్ఫెక్షన్ అని కాంటాక్ట్ ద్వారా అంటుకునే వ్యాధి అని తెలిపారు. శరీరంపై రాగి వర్ణపు పాలిపోయిన మచ్చలు ఉన్న, బుడిపేలు వున్న వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి ఉచిత వైద్యం పొందాలని తెలిపారు. ఈ వ్యాధి 6 నెలల నుంచి 12 నెలల చికిత్స, ఉచిత మందులు తీసుకుంటే తగ్గిపోతుందని, ఎవరు భయపడనవసరం లేదని తెలిపారు. సర్వేలో భాగంగా మండలంలోని ప్రతి ఇంటిని వైద్య సిబ్బంది పరిశీలిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అబ్దుల్ మజీద్ రియాజ్ తిరుపాల్ రేడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా సేవాదళ్ సంయుక్త కార్యదర్శిగా చీమల

**వింజమూరు మేజర్ న్యూస్** నెల్లూరు జిల్లా వైసీపీ సేవాదళ్ సంయుక్త కార్యదర్శిగా వింజమూరు మండలం గుండె మడగల నివాసి అయినా చీమల హజరత్ రెడ్డి నియమితులైనట్లు వింజమూరు మండల వైసీపీ కన్వీనర్ రేవు నూరి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు ఈ పదవికి ఎంపీ కావడానికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

## చరిత్ర సృష్టించాలన్న.. తిరగరాయాలన్న

# "కాంగ్రెస్"కే సాధ్యం

**- పేదల పార్టీకి"138" ఏళ్లు - రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతోంది**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత సోము అనిల్ కుమార్ రెడ్డి**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అంటేనే.. పేదల పార్టీ.. స్వాతంత్ర్యం సిద్ధించాక.. దేశ భవిష్యత్తును.. పేద ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని ఆనాడు మహానేతలంతా.. ఒకటిగా ఏర్పడి స్థాపించిన పార్టీకి 138 ఏళ్ళు.. ఇంత ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ ప్రపంచంలో లేదనే చెప్పాలి.. అనేక ఒడిదుడుకుల ను ఎదుర్కొంటు అధికారంలో ఉన్న.. లేకున్నా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక పార్టీ కాంగ్రెస్.. ఆనాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పేదల సంక్షేమం కోసం గరీబీ హటావో నినాదంతో 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు సంక్షేమ ఫలాలను పంచిపెట్టారు. దీని ఫలితమే.. పేదలు అన్ని రంగాల్లో రాణించగలుగుతున్నారు.. ఇందిరమ్మ పాలనలో అనేక సంస్కరణలకు నాంది పలికాయి.. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, రైతు రాజ్యం కోసం ఆమె శ్రమించారు. నాటి ఇందిరా గాంధీ నుండి నేడు సోనియమ్మ వరకు దేశ అభివృద్ధి కోసం పాటుపడుతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి చెక్కుచెదరని ఆదరణ ఉంది. అయితే రాష్ట్ర విభజన నేపథ్యంలో పార్టీ బలహీన పడినప్పటికీ,, తిరిగి కాంగ్రెస్ ను ప్రజలు అక్కున చేర్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే.. ఇదే పరిస్థితి ఆంధ్రప్రదేశ్లో కూడా జరగబోతోంది. ఇప్పటికే ఏపీ ప్రజలు సమాలోచన చేస్తున్నారు.. సరైన టైంలో తెలుగు ప్రజలు టిడిపి, వైకాపా లకు బుద్ధి చెప్తారని ఆశిస్తున్నాం.

## కోడూరు వారి ఉత్తర క్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్ :**కావలి నియోజకవర్గం అల్లూరు మండలంలో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అనుచరుడు ప్రాణమిత్రుడు కోడూరు శివకుమార్ రెడ్డి ఉత్తర క్రియలకు బుధవారం హాజరయ్యారు. అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే నెల్లూరులోని సరస్వతీ నగర్ మానస సరోవర అపార్ట్మెంట్లోని వారి స్వగృహం నందు ఉత్తర నిర్వహించారు విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు ఆయన అభిమానులు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మీచౌంగ్ తుఫాను బాధితులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి : సన్నా రెడ్డి సురేష్ రెడ్డి



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :** తోటపల్లి గూడూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మీచౌంగ్ తుఫాను బాధితులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని టిడిపి, జనసేన నాయకులు తాసిల్దార్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ...

పది రోజుల క్రితం వచ్చిన మిచాంగ్ తుఫాను కారణంగా తోటపల్లి గూడూరు మండలంలోని ప్రజలు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు కనీస అవసరాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. 2015 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వంలో ఇదేవిధంగా తుఫాను వచ్చి రైతులు,, పేద కుటుంబాలు వరదల్లో చిక్కుకొని నలిగిపోతే నెల్లూరు జిల్లా కి మినిస్టర్ గా లేకపోయినా, ఎమ్మెల్సీ పదవిలో ఉన్నప్పటికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోజు ప్రజలు పడుతున్న కష్టాలను చూసి, వారి సాధక బాధకాలు తెలుసుకొని జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆ నివేదికను ఆనాటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా ఈ జిల్లాకు చేయవలసిన సహాయం గురించి వివరించి జిల్లాలో నష్టపోయిన ప్రతి కుటుంబానికి 4000 రూపాయల నగదు, 20 కేజీల బియ్యం, పాక్షికంగా దెబ్బతిన్న గృహాలకు 7000 రూపాయలు, పూర్తిగా దెబ్బతిన్న గృహాలకు 9000 రూపాయలు ఇవ్వాలని ఆనాటి ముఖ్యమంత్రిచంద్రబాబుకి నచ్చచెప్పి నష్టపరిహారం ఇప్పించి జిల్లా ప్రజలను ఆదుకోవడం జరిగిందిఅన్నారు. కానీ ఈనాడు ఈ సర్వేపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి కాకాని గోవర్ధన్ రెడ్డి కనీసం ప్రజల యొక్క కష్టసుఖాలను చూడకపోగా ఎలాంటి బాధల్లో ఉన్నారు అని గ్రామాల్లో పర్యటించకపోగా కనీసం పాత రోజుల్లో చేసినటువంటి రికార్డును పరిశీలించి ప్రజల్ని ఈ విధంగా ఆదుకోవాలన్న విషయాన్ని తెలుసుకుని ముఖ్యమంత్రిని కలుసుకొని ఈ జిల్లాకు జరిగినటువంటి నష్టాన్ని వివరించి ఆరోజు కంటే రెండింతలు అనగా 4000 గాను 8000 రూపాయలు 20 కేజీల బియ్యం గాను 40 కేజీల బియ్యం, ఈ విధంగా రెట్టింపు ఉత్సాహంతో పని చేయవలసినటువంటి వ్యవసాయ శాఖ మంత్రి అసలు ఎక్కడున్నాడో ప్రజలు కనబడకుండా పోయి ఆయన యొక్క స్వలాభాలను చూసుకొనే పనిలో ఉన్నాడే కానీ, ఈ నియోజకవర్గంలో కానీ జిల్లాలో కానీ వరద సహాయం చేసిన దాఖలాలు ఏమీ కనిపించడం లేదు అన్నారు. ఇంకనైనా ప్రభుత్వం నిద్రమత్తు వదిలి ప్రజలకు మనం ఏమి చేయాలనే విషయాన్ని గుర్తుంచుకొని ప్రజలకు చేయవలసిన మేము డిమాండ్ చేసిన ప్రతి తెల్ల రేషన్ కార్డు కలిగినటువంటి ప్రతి ఒక్కరికి 6000 నగదు 40 కేజీల బియ్యం అందజేసి పేదలను ఆదుకోవాలని కోరుకుంటున్నామ్మన్నారు.మండలం మరియు నియోజకవర్గంలో రైతాంగం తీవ్రస్థాయిలో నష్టపోయిందని మొన్నటి వరకు సోమశిల డ్యాం లో ఉన్న నీటిని ఎలా వినియోగించాలి ఎలా రైతులు నారుమళ్లు కు నీరు అందజేయాలి అని ఆలోచన లేక నీటిని వృధా చేశారని విద్యుత్ మోటారు సాయంతో నార్లు పోసే టైంలో తుఫాను వచ్చి, నారు మళ్లు మొత్తం మునిగి పోవడం జరిగిందని రైతులకు విత్తనాలు ఇవ్వలేని ఈ వ్యవసాయ శాఖ మంత్రి ఈ జిల్లాలో ఉండడం మన కర్మఅని ఎద్దేవా చేశారు.ఇకనైనా రైతులందరినీ ఆదుకొని నష్టపోయిన రైతులకు ఎకరాకి 30,000 ఆర్థిక సహాయం లేక అవసరమైన ఎరువులు ఉచితంగా పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో పొలాల్లోకి వెళ్లే కరెంటు లైన్లు మరమ్మతులు పూర్తి కాలేదని వీటిని కూడా త్వరగా పూర్తిచేసి రైతులను వెంటనే ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి కొణతం రఘుబాబు సర్పంచి ఇంగిలేల చైతన్య పాశం వెంకయ్య ఇంగిలేల నిర్మలమ్మ మధుసూదన్ చుక్కపల్లి మల్లి మునికృష్ణ జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఎ.సందీప్ వి. నారాయణ కే. శ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

## తన్నీరు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన పి ఎస్ ఆర్ ట్రస్ట్ .



**కావలి మేజన్ న్యూస్:** కావలి వడ్డీ పాలెం వాస్తవ్యులు తన్నీరు చందు అనారోగ్యంతో నెల్లూరు సింహపురి వైద్యశాల నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పి ఎస్ ఆర్ ట్రస్ట్ అధినేత పసిబిలిటీ సుధాకర్ ఆదేశాలు మేరకు బుధవారం వైద్యశాలకు వెళ్లి వారిని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపా

## కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రమణయ్యకు ఎస్సైగా అర్హత పొందారు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సబ్ జైలు నందు కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఎస్ వెంకట్ రమణయ్య ఎస్సై పరీక్షల్లో అర్హత పొంది విజయం సాధించినందుకు బుధవారం కావలి సబ్ జైల్ ఆవరణంలో జిల్లా సబ్ జైలు అధికారి వెంకటేశ్వర్ రావు వారిని శాలువతో సత్కరించి అభినందించారు. అనంతరం జిల్లా సబ్ జైలుఅధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వెంకటరమణయ్య ఏఎస్ పేట మండలం కావలిఎడవల్లి గ్రామానికి చెందిన వారు కావలి సబ్ జైల్లో కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఎస్సై పరీక్షల్లో పాస్ అయినందుకు ఆయనను అభినందనలతో సత్కరించడం జరిగిందని. ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొంది పోలీస్ శాఖకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మంచి ప్రభుత్వంలో వృత్తికి గౌరవం చేస్తూ ఎస్సై పోటీ పరీక్షల్లో గెలుపొందడం, వారు గ్రామీణ ప్రాంతానికి చెందినవారు కావడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలోకావలి సబ్ జైలుఅధికారి సుబ్బయ్య మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాలేపాటి బ్రదర్స్.



**కావలి మేజర్ న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నీ బుధవారం ఉండవల్లి లోని వారి నివాసం లో కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మరియు వారి సోదరుడుమాలే పాటి రవీంద్రనాయుడు వమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కావలి రాజకీయాలపై ప్రస్తుత పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నట్లు అనంతరం ప్రస్తుత తాజా పరిస్థితి గురించి వారు చర్చించుకున్నట్లు సమాచారం.